# ఖుద్దొచ్చింది

## కట్టా రాంబాబు

ఒక్కసారిగా నా కళ్ళు మిరుమిట్లు గొలిపాయి.

ఆమె నా ముందునుంచే వెళ్ళి ఎంక్వయిరీలో ఏదో అడుగుతోంది.

ఆడవాళ్ళు అంత అందంగా ఉంటారని ఆమెను చూసాకే తెలిసింది.

అంత అందమైన ఆడవాళ్ళను నేనెప్పుడూ చూడలేదు.

బంగారం రంగులో వుంది. గుండ్రటి ముఖం, చక్రాల్లాంటి కళ్ళు, సన్నగా, పొడవుగా వున్న ముక్కు, నున్నని బుగ్గలు, శంఖంలాంటి మెడ— చాలా అందంగా ఉందామె. ఆడదాన్ని వర్ణించే శక్తి నాకు లేదు. నేనే ఓ కవిని అయివుంటే ఆమెమీదో కావ్యం వ్రాసివుండేవాణ్ణి.

అది ఏలూరు బస్టాండ్. విజయవాడ వెడదామని బస్ కోసం ఎదురుచూస్తున్నాను. అప్పుడే నాన్‌స్టాప్ బస్సు వెళ్ళిపోయిందట. మళ్ళీ అరగంటవరకు లేదని ఎంక్వయిరీలో చెప్పారు. ఈలోగా ఇతర ఊళ్ళనుంచి వచ్చే బస్సులేవైనా వస్తాయేమోనని చూస్తున్నాను.

ఆమె వచ్చి నాకు కొంచెం దూరంలో నిలబడింది.

మధ్యాహ్నం కావడాన బస్‌స్టాండ్‌లో జనం అంతగా లేరు.

ఆమెనుంచి దృష్టి మరల్చుకోలేకపోతున్నాను. అలాగే కనురెప్పలు కూడా వాల్చకుండా ఆమెనే చూస్తున్నాను.

నేను చూడటం ఆమె గమనించింది. ఒకటి రెండుసార్లు నావంక చూసి చూపు మరల్చుకుంది. ఆమె దృష్టిలో పూర్తిగా పడటం కోసం ఆమె ముందునుంచి రెండు మూడుసార్లు అటూఇటూ తిరిగాను. ఆమె అప్పుడప్పుడు ముఖం చిట్లించుకోవడం కూడా గమనించాను. కాని ఆమె అందం నన్ను పిచ్చివాణ్ణి చేస్తోంది.

ఆమెతో ఎలాగైనా మాటలు కలపాలని వుంది. కాని ఎలా? నేను మాట్లాడితే ఆమె తిరిగి మాట్లాడుతుందా! అయినా సరే ముందు ఏదో మాట్లాడి ఆమెతో మాటలు కలపాలి. ఇలాంటి ఆడదాని పొందు దొరికితే జీవితంలో ఇంకేం అక్కర్లేదు.

ఆమెకు ఇరవై సంవత్సరాల వయస్సు వుండవచ్చు. పెళ్ళయినట్లు లేదు. పొడవూ, పొట్టీ కాకుండా ఏవరేజ్ హైట్‌లో వుంది. ఆమెది చాలా అందమైన స్ట్రక్చరు. నీలంరంగు బిన్నీ సిల్కుచీరలో మెరిసిపోతోంది.

ఆమె ఒంటరిగా ఎక్కడికో వెళ్ళడానికి వచ్చింది. ఇలాంటి వాళ్ళను ప్రయాణాల్లోనే పరిచయం చేసుకోవాలి. దారిలోకొస్తే సరేసరి. లేకపోతే మాట్లాడామన్న తృప్తి అయినా మిగులుతుంది.

"ఎక్స్క్యూజ్ మి" అని నా ముందుకొచ్చి ఆమె అంటుంటే అంతవరకు ఆమె ఆలోచనల్లో వున్న నేను ఉలిక్కిపడి చూసాను.

"ఈ బేగ్ కొంచెం చూస్తుంటారా. నేనలా వెళ్ళి డ్రింక్ తాగొస్తాను" అందామె.

"ష్యూర్" అన్నాను. తన ఎయిర్ బ్యాగ్‌ని నా సూట్‌కేస్ పక్కనపెట్టి వెళ్ళింది. అప్పుడు నా ఆనందం వర్ణనాతీతం. నేను మాట్లాడదామనుకుంటుంటే ఆమే ముందు నాతో మాట్లాడింది. వెంటనే నన్ను నేను తిట్టుకున్నాను. ఆమె డ్రింక్ తాగడానికి వెళుతుంటే ఎందుకు చూస్తూ ఊరుకున్నాను. 'ఈ లగేజి ఎక్కడికి పోతుంది పదండి నేనూ వస్తా'నని ఎందుకనలేకపోయాను. వచ్చిన అవకాశం జారవిడిచినందుకు బాధ కలిగింది.

అవునూ ఆ అమ్మాయి కావాలనే నాతో మాట్లాడిందా? అనే అనుమానం కూడా వచ్చింది. ఎందుకంటే ఆమె డ్రింక్ తాగడానికి వెళ్లాలంటే ఆ ఎయిర్‌బేగ్‌ను తనతో తీసుకెళ్ళవచ్చు. అది అంత బరువున్నది కాదు. అంటే ఆ అమ్మాయికీ నామీద మనస్సువుండి వుంటుంది. నేను అనుకుంటున్నట్లుగానే ఆమెకూడా నాతో పరిచయం పెంచుకోవాలని అనుకుని వుంటుంది. నేనెంతసేపూ మాట్లాడకపోయేసరికి తనే ముందుకొచ్చి మాట్లాడింది. అందుచేత ఈమెను వదిలిపెట్టకూడదు. నేనడిగితే ఆమె సరే ననవచ్చు.

దూరంగావున్న కూల్‌డ్రింక్ షాపులో డ్రింక్ తాగి వస్తోందామె.

హంసలా నడుస్తోంది.

ఇంత అందమైన ఆడదాని కౌగిలిలో కరిగిపోతే... ఆ ఊహే చాలా తియ్యని అనుభూతి నిస్తుంది.

ఇప్పుడీ అవకాశాన్ని జారవిడుచుకోకూడదు. ఎలాగైనా సరే ఈమెకు మంచి మాటలు చెప్పి లొంగదీసుకోవాలి. ఇలాంటి అనుభవాలు నాకు కొత్తేమీ కాదు. చాలాసార్లు ప్రయాణాల్లో ఒంటరిగా అమ్మాయిలు కనిపిస్తే వాళ్ళని మాటల్లోకి దింపడం, వాళ్ళు ఒప్పుకుంటే ఏదో మంచి హోటల్లో ఓరోజు గడపటం. ఆ తర్వాత ఎవరికి ఎవరో. ఇలాంటి వాళ్ళతో గొడవుండదు

నాకు డబ్బుకి లోటులేదు. మా నాన్న వ్యాపారంలో బాగా సంపాదిస్తున్నాడు. ఒక్కడే కొడుకును కావడంతో నేను ఆడింది ఆటగా జరిగిపోతుంది. ఎంతో కష్టంమీద బి.ఎ వరకు చదివాను. ఆ తర్వాత చదవడం ఇష్టం లేక మానేశాను. మా నాన్న తన బిజినెస్ చూడమంటున్నాడు కాని, నాకప్పుడే బిజినెస్‌లో ప్రవేశించాలని లేదు. లైఫ్‌ని కొంతకాలం ఇలా ఎంజాయ్ చెయ్యాలి. అందుకే అప్పుడప్పుడు ఇలాంటి థ్రిల్స్ కోసం ప్రయత్నిస్తుంటాను. ఇంతవరకు ఫెయిల్యూర్స్ లేవు. ఇప్పుడు కూడా ఫెయిలయ్యే అవకాశం లేదు. ఆమె తనంతట తానే నా దగ్గరకొచ్చింది మరి.

"చాలా థేక్సండి" అంది తన బేగ్‌ను తీసుకుంటూ.

"దాందేముందండి. ప్రయాణాల్లో ఆ మాత్రం సహాయం ఎవరైనా చేస్తారు"

ఆమె ముందుకు వెళ్ళబోయింది.

"చూడండి" అన్నాను. ఆమె ఆగింది.

"ఎంతవరకు వెళుతున్నారు" అడిగాను.

"విజయవాడ"

అయితే ఆమెతో విజయవాడ కలిసి ప్రయాణం చేయొచ్చు.

"నేనూ అక్కడికే వెళుతున్నాను. ఇప్పట్లో బస్సులున్నట్లు లేవు. రండి ఇక్కడ కూర్చుందాం" అన్నాను అక్కడున్న బెంచీమీద కూర్చుంటూ. ముందు సంశయించినా ఆమెకూడా వచ్చి నాకు కొంచెం దూరంలో కూర్చుంది.

"మీరు చాలా అందంగా ఉన్నారు. మీలాంటి అందమైన అమ్మాయిని నేనెప్పుడు చూడలేదు" అన్నాను ఆమె ఫీలింగ్స్ కనిపెడుతూ.

ఆమె ముఖంలో రంగులు మారాయి. కళ్లల్లో కోపం కూడా కన్పించింది.

"నేనలా అన్నానని మీకు కోపం రావచ్చు. కాని నేనన్నది నిజం. మీరు కోపంగా చూసినా ఇంకా అందంగా కన్పిస్తున్నారు" అంటూ రెండో అస్త్రం వదిలాను.

ఆమె చిన్నగా నవ్వింది. చాలు నాకామాత్రం

**మేం కూర్చున్న వెంటనే బస్ బయల్దేరింది. జనం ఎవరూ లేరేమో స్పీడ్‌గా పోతోంది. రోడ్డు సరిగా లేని కారణంగా కుదుపుతోంది. బస్సు కుదిపినప్పుడల్లా ఆమె భుజాలు నా భుజాలకు తగులుతున్నాయి. ఆమె ఎలా ఫీలవుతుందో..**




"విజయవాడ ఏదన్నా పనిమీద వెళుతున్నారా" మళ్ళీ అడిగాను.

"ఏవేం లేదండి. నా ఫ్రెండ్ ఒకామె వుంటే చూడ్డానికి వెళుతున్నాను" అంటే ఈమె సరదాగానే బయలుదేరింది. అయితే నా పని ఇంకా సులభం.

"నేనూ మా ఫ్రెండ్‌ను చూద్దామని వెళుతున్నాను వాడక్కడ లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు" అన్నాను.

ఆమేం మాట్లాడలేదు. కాస్సేపు తలవంచుకుంది. తర్వాత నావంక చూసింది. మళ్ళీ తలతిప్పుకుంది. ఆమె నాతో ఏమన్నా మాట్లాడాలని అనుకుంటోందా? లేక మాట్లాడటానికి భయపడుతోందా?

అయితే నేనే ముందు మాట్లాడి లైనులో పెట్టాలి. ఎలా మొదలుపెట్టాలి. ఎప్పుడూ నేనింత మధనపడలేదు. ఎంతోమందిని టాకిల్ చేశాను. వాళ్ళంతా చాలా సులభంగా లొంగిపోయారు. ఎందుకో ఈమెతో మాట్లాడాలంటే జంకుగా ఉంది.

దూరంగా బస్సు వస్తున్న చప్పుడైంది.

"విజయవాడ వెళ్ళే బస్సు వస్తోందండి" అందామె పైకి లేచి.

ఆమెతో పూర్తిగా మాట్లాడే అవకాశం రాకుండానే బస్సొచ్చినందుకు చికాకు కలిగింది. కనీసం బస్‌లోనైనా పక్కనే కూర్చుని ఆమెను మాటల్లో పెట్టాలి.

బస్ వచ్చింది. చాలా ఖాళీగా ఉంది. ఇక్కడ ఎక్కేవాళ్ళుకూడా ఎవరూ లేరు. నిజంగా నా అదృష్టం. రష్‌గా వుంటే ఆమె ఒకచోట కూర్చోవడమో నిలబడటమో జరిగేది. కాని ఇప్పుడు ఇద్దరం ఒకేచోట కూర్చోవచ్చు. నేను ముందెక్కి ఎవరూ లేనిచోట కూర్చుని ఆమెని పిలిచాను. "రండి ఇక్కడ కూర్చుందురుగాని. ఒంటరిగా కూర్చుంటే బోరు" అన్నాను.

ఆమె. ఏమనుకుందో ఏమో వచ్చి నా పక్కనే కూర్చుంది. నా ఆనందం వర్ణనాతీతం.

నిజంగా ఆమెకు నామీద ఎట్లాంటి ఇది లేకుండా నా పక్కన కూర్చోదు. నామీద ఏమాత్రం ఇంట్రెస్టు లేకపోయినా ఖాళీలున్నాయి కాబట్టి పోయి కూర్చునేది.

ఇంక ముసుగులో గుద్దులాట ఎందుకు. డైరెక్టుగా రంగంలోకి దిగిపోవడం మంచిది.

మేం కూర్చున్న వెంటనే బస్ బయల్దేరింది. జనం ఎవరూ లేరేమో స్పీడ్‌గా పోతోంది. రోడ్డు సరిగా లేని కారణంగా కుదుపుతోంది. బస్సు కుదిపినప్పుడల్లా ఆమె భుజాలు నా భుజాలకు తగులుతున్నాయి. ఆమె ఎలా ఫీలవుతుందో గానీ, నాకు ఆమె స్పర్శ ఏదో అనుభూతిని కలిగిస్తోంది. బస్‌కి ఏదో అడ్డం వచ్చినట్లుం

ది సడెన్ బ్రేక్ వేసాడు డ్రైవర్. ఒక్కసారిగా ఆమె వచ్చి నామీద పడింది.

"సారీ" అంటూ సర్దుకుని కూర్చుంది.

"సారీ ఎందుకండి అది నా అదృష్టంగా భావిస్తుంటేను" అన్నాను. ఆమె నావంక కోపంగా చూసింది.

"అలా కోప్పడకండి. నాకు అబద్ధాలు చెప్పడం రాదు. అందులోను మీలాంటి అందమైన అమ్మాయిలతో అసలు అబద్ధాలు ఆడలేను. నా మనస్సులోని మాట చెబుతున్నాను. మిమ్మల్ని చూసిన వెంటనే నా మనస్సు నామాట వినడం లేదు. ఎంత కంట్రోల్లో పెట్టుకుందామన్నా వీలుకావడం లేదు. మీతో మాట్లాడాలని, పరిచయం పెంచుకోవాలని, మీతో తియ్యని అనుబంధాన్ని పెంచుకోవాలని ఎంతగానో అన్పించింది" అన్నాను గబగబా.

నా మాటలు విన్నవెంటనే ఆమె ముఖంలో రంగులు మారాయి. మళ్ళీ వెంటనే ముఖంలోకి చిరునవ్వు తెచ్చుకుని "నిజంగా" అంది.

"నిజమండి. ఇలా ప్రయాణాల్లో ఎంతోమందితో పరిచయం పెంచుకుని వాళ్ళతో ఆనందంగా గడిపాను. కాని మీలాంటి అందమైన అమ్మాయి మాత్రం నాకెప్పుడూ దొరకలేదు. నిజంగా మీతో పరిచయం కావడం నా పూర్వజన్మ సుకృతం అనుకుంటాను. నా కోరిక ఫలిస్తే నా జీవితం ధన్యమైనట్లే" అన్నాను.

ఆమె నవ్వింది. వెన్నెల విరిసినట్లు నవ్వింది. ఆ నవ్వు నా మతి పోగొడుతుంది.

"మీకు చాలామంది ఆడపిల్లలతో పరిచయం వున్నట్లుందే" అనడిగింది.

ఆమెతో అబద్ధం చెప్పాలనిపించలేదు. అందుకే ప్రయాణాల్లో ఎప్పుడెప్పుడు ఎవరెవర్ని ఎలా లొంగదీసుకుని ఎంజాయ్ చేశానో చెప్పాను. ఆమె నావంక విచిత్రంగా చూసి నవ్వి అంది. "మొత్తంమీద గ్రంథసాంగులే"అని. ఆమె అలా అనేసరికి ఇంక ఢోకా లేదనుకున్నాను. నెమ్మదిగా ఆమె చేతిని నా చేతిలోకి తీసుకున్నాను. సున్నితంగా విడిపించుకుంది.

"అయితే ఇప్పుడేమంటారు" అనడిగింది.

"ఈరోజు మీతో ఆనందాన్ని పంచుకోవాలని వుంది" అన్నాను బెదురుతూ.

ముందు చిరునవ్వు నవ్వింది. తర్వాత పెదవి కొరుక్కుంది. ఆమెవంక ఆశగా చూశాను. ఆమేం మాట్లాడలేదు.

"నేనడిగిందానికి మీరేం సమాధానం చెప్పలేదు"

"మీరలా అడుగుతుంటే కాదనాలనిపించడం లేదు" అంది నెమ్మదిగా.

ఒక్కసారిగా ఎగిరి గంతెయ్యాలనిపించింది. అది బస్సు కాకపోతే అంతపని చేసివుండేవాణ్ణి. ఆ ఆనందంలో ఆమె రెండు చేతుల్ని నా చేతులలోకి తీసుకున్నాను.

"ఇది బస్సు. ఎవరైనా చూస్తారు. విడిచిపెట్టండి." అంటూ విడిపించుకుంది.

బస్ స్పీడ్‌గా పోతున్నా నాకు మాత్రం స్లోగా పోతున్నట్లుంది. ఎంత త్వరగా విజయవాడ చేరుతామా అని వుంది.

"విజయవాడలో ఎక్కడ ఉందామనుకుంటున్నారు' అనడిగింది.


"ఎక్కడో ఉండటమెందుకు. మంచి ఎ.సి హోటల్లో రూమ్ తీసుకుని ఉందాం" అని చెప్పాను. ఆమెతో ఈ ఒక్కరోజే కాకుండా రెండు మూడు రోజులన్నా గడపాలని నిర్ణయించుకున్నాను. ఆమెకూడా అభ్యంతరం పెట్టకపోవచ్చు.

బస్ విజయవాడ చేరింది. ఆమె లెదర్ బ్యాగ్‌ని, నా సూట్ కేస్‌ను నేనే తీసుకున్నాను. ఇద్దరం బస్ దిగాం.

బస్టాండ్‌కి దగ్గరగా ఉన్న ఓ పెద్ద హోటల్ కి రిక్షాలో వెళ్ళాము. విజయవాడలోకెల్లా అతి ఖరీదైన హోటల్ అది. భార్యాభర్తలుగా ఆ హోటల్లో ఒక ఎ.సి రూమ్ తీసుకున్నాను. బోయ్ మా లగేజి తీసుకుని ముందు నడుస్తుంటే మేమిద్దరం వెనక నడుస్తున్నాం. నా పక్కనే నడుస్తున్న ఆమెను చూస్తుంటే నాకు స్వర్గంలో నడుస్తున్నట్టుంది. ఈ అందమంతా కొన్ని క్షణాల తర్వాత నా స్వంతమనుకుంటుంటే ఏదోలా వుంది.

రూమ్‌లో లగేజిపెట్టి వెళ్ళిపోయాడు బోయ్. రూమ్‌లో ఇద్దరమే ఉన్నాం. ఎ.సి రూమ్ చల్లగా ఉన్నా నా శరీరమంతా వేడెక్కిపోయి వుంది. ఆమె దగ్గరగా నడిచి ఆమెను కౌగిలించుకోబోయాను. ఆమె గమ్మున వెనక్కి అడుగువేసి "ఏమిటంత ఆత్రం వన్ను వెంటనే పంపేసేటట్టున్నారే" అంది.

ఎంతో నిగ్రహంతో నా ప్రయత్నాన్ని విరమించుకున్నాను.



లాటరీ

"లాటరీలో లక్ష రూపాయలొచ్చినా దిగులుగా వున్నారేం సూరయ్యగారూ?"

"కొన్నది రెండు టిక్కెట్లు. రెండోదానికి ఒక్క రూపాయికూడా తగల్లేదుమరి"

—పద్మశ్రీ (మాణిక్యారం)

ఆమె ఒక్కసారి ఒళ్ళు విరుచుకుంది. ఆమెనలా చూస్తుంటే నా నరాలు ఉద్రేకంతో చిట్లిపోతాయా అన్నట్లుగా ఉంది.

"ముందు స్నానం చెయ్యాలి. ఒళ్ళంతా చికాగ్గా వుంది" అంటూ బేగ్‌లోనుంచి టవల్, బట్టలు తీసింది.

"నేను స్నానం చేసొస్తాను. ఈలోగా టిఫిను, కాఫీ తెప్పించండి" అని చెప్పి బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది. మంత్రముగ్ధుడిలా ఆమె వెళ్ళినవైపు చూశాను. ఆమె నడుస్తుంటే నెమలి నాట్యం చేసినట్లుంది. ఫోన్‌చేసి రిసెప్షన్‌లో చెప్పాను. టిఫిన్, కాఫీ పంపమని. బాత్‌రూమ్‌లోనుంచి నీళ్ళ చప్పుడు వినిపిస్తోంది.

ఆమె స్నానం చేస్తున్న దృశ్యాన్ని ఊహించుకుంటుంటే నా ఒంట్లో రక్తమంతా సలసలా కాగిపోతోంది.

ఒంటిమీద నూలుపోగు లేకుండా షవరుకింద నిలబడి స్నానం చేస్తూ వుంటుందామె. వెంటనే బాత్‌రూమ్ తలుపులు పగలగొట్టి లోపలికి పోవాలన్నంత ఉద్రేకం కలిగింది.

డోర్ చప్పుడైతే వెళ్ళి తీసాను. బోయ్ టిఫిన్, కాఫీ తెచ్చి టేబిల్‌మీద సర్ది వెళ్ళిపోయాడు.

బాత్‌రూమ్‌లో నీళ్ళ చప్పుడు ఆగిపోయింది. స్నానం అయిపోయినట్లుంది. ఆమె బయటకు రావచ్చు. నేనుకూడా స్నానం పూర్తి చేసేస్తే ఆ తర్వాత...

బాత్‌రూమ్ తలుపు తీసుకుని ఆమె బయటకొచ్చింది. దేవకన్యలా మెరిసిపోతోంది. పల్చటి షిఫాన్ చీరలో. ఆ చీరలో ఆమెను చూస్తుంటే పిచ్చెక్కిపోతోంది.



'సినిమాల్లో నటించాలి... రాజకీయాల్లో నటించకూడదు. సినిమాలు వేరు... రాజకీయాలు వేరు...

రాజకీయాలు అన్ని ఆటల్లాకాదు... ప్రత్యేక తరహా ఆట... బాల్ ఎప్పుడు మన కోర్టులో ఉంచకుని ప్రత్యర్థిని ఆడించాలి. రాజకీయాల్లో రాణించాలి... అతడు సిసలైన నాయకుడు.


అప్పుడే మనకంటూ ఓ గుర్తింపు ఉంటుంది...

ప్రజల సపోర్టు ఉంటుంది....

ఇవి రాజేష్‌ఖన్నా మాటలు.

—వింజమూరి కృష్ణమూర్తి

రా...రా...పారం





రుచి

"సర్వర్ ఈరోజు ఇడ్లీ చాలా రుచిగా వుందే!"

"నిన్న మీరు బిల్లు కట్టకపోతే రుబ్బించాం చూడండి. ఆ పిండితో చేసిన ఇడ్లీలండీ మరి"

—పద్మశ్రీ (మాణిక్యారం)

చక్కని సువాసన వస్తోంది ఆమె దగ్గరమంచి. ఇక ఆగలేకపోయాను. వెంటనే వెళ్ళి ఆమెను గట్టిగా కౌగిలించుకోబోయాను. "ఛీ! చెమట కంపూ మీరూను. నేనెక్కడికి పోనుగాని ముందెళ్ళి స్నానం చేసి రండి. ఆ తర్వాత మీ ఇష్టం ఏం చేసుకుంటారో మరి" అని కొంటెగా నవ్వి నన్ను విడిపించుకుంది. ఆ మాటలతో నేను లుంగీ, టవలు తీసుకుని బాత్‌రూమ్‌లోకి పరుగెత్తాను. అయినా నేను తొందరపడుతున్నాను గాని అసలు తొందరెందుకు? ఈ రాత్రంతా హాయిగా గడుపుకోవలసింది పోయి నేమారకే తొందరపడుతున్నాను. మనస్సంతా ఉత్సాహంగా ఉందేమో కూనిరాగాలు తీస్తూ నెమ్మదిగా స్నానం చేస్తున్నాను.

ఆమె ఎవరికో ఫోన్ చేస్తున్నట్లుంది. నెమ్మదిగా మాట్లాడుతోంది. ఏం మాట్లాడుతోందో మరి లోపలికి వినిపించడం లేదు. తన స్నేహితురాలికి ఈరోజు రావడం లేదని ఫోన్ చేస్తుందేమో.

స్నానం ముగించి బయటకు వచ్చాను. డ్రెసింగ్ టేబుల్ ముందు నిలబడి మేకప్ చేసుకొంటోందామె. దేవలోకంమంచి దిగివచ్చిన అప్సరసలా వుందామె. నేనూ డ్రస్సింగ్ టేబిల్ దగ్గరకెళ్ళి పౌడరు రాసుకుని తల దువ్వుకున్నాను.

రూమ్‌లోవున్న డబుల్‌కాట్‌మీద దుప్పటి పరిచివుంది. మెత్తని పరుపులు మమ్మల్ని ఆహ్వానిస్తున్నట్లుగా వున్నాయి.

వాటిని చూస్తుంటే నా శరీరం అదుపు తప్పుతున్నట్లుంది. నేను మంచంమీద కూర్చుని రమ్మని కళ్ళతో సైగచేశాను. ఆమె తల అడ్డంగా ఊపి "ముందు ఆకలవుతోంది బాబూ టిఫిన్ తిన్న తర్వాతనే ఏమైనా" అంటూ టేబిల్ దగ్గరకు నడిచింది. నేను వెళ్ళక తప్పలేదు. ఆమె సీరియస్‌గా టిఫిన్ తింటోంది. నాకు తినాలనిపించడం లేదు. ఆమెనే తినెయ్యాలన్నంత కోరిగ్గా వుంటే ఇంక టిఫినేం తింటాను. టిఫిన్ పూర్తిచేసిన తర్వాత ఫ్లాస్కులోవున్న కాఫీని కప్పుల్లోకి వంపి నాకొకటిచ్చి తనొకటి తీసుకుంది. నెమ్మదిగా కాఫీ సిప్ చేస్తూ నా వంక కొంటెగా చూస్తోంది. ఎర్రని పెదవులు నన్ను కవ్విస్తున్నాయి. ఆమె కాఫీ తాగడం పూర్తిచేసి పైకి లేచింది. నేనుకూడా లేచాను. ఈసారి ఆమెను విడిచిపెట్టకూడదు. నా శరీరం నన్ను ఊరుకోనివ్వడం లేదు. నా రెండు చేతుల్ని ఆమె భుజాలపై వేసి దగ్గరకు లాక్కుని ఆమె పెదాలను అందుకోబోయాను. ఆమె ముఖం పక్కకు తిప్పుకుని "ఏమిటంత తొందర. ఇప్పుడు టైమెంతయిందో తెలుసా? ఆరుకూడా కాలేదు. ఈ రాత్రంతా ఏం చేద్దామనుకుంటున్నారు. ముందు సరదాగా కబుర్లు చెప్పుకుందాం. రాత్రి డిన్నరు తీసుకున్న తర్వాతంతా మీ ఇష్టం" అంది.

ప్రతీసారి ఇలాగే తప్పించుకుంటోంది. ఏమైనాసరే ఇప్పుడు వదిలిపెట్టకూడదు.

"రాత్రి సంగతి తర్వాత చూసుకోవచ్చు గాని ఇప్పుడు నన్ను అడ్డుపెట్టకు" అన్నాను ఉద్రేకంగా. ఆమె నెమ్మదిగా నామంచి విడిపించుకోవాలనుకుంటోంది గాని నేను విడిచిపెట్టడం లేదు.

"ఏమిటి నన్నిలా నిలబెట్టేశారు. అక్కడ మంచంవుంది పదండి" అంది.

నేనామెని విడిచిపెట్టకుండానే మంచం దగ్గరకు నడిపించుకెళ్ళాను.

ఇంతలో తలుపు కొట్టిన చప్పుడైంది. రూమ్‌బోయ్ అయివుంటాడు కాళీప్లేట్లు తీసుకెళ్ళడానికి వచ్చుంటాడు. కాస్సేపు కొట్టి వాడే పోతాళ్ళే అనుకుని ఆమెను దగ్గరగా లాక్కుని మంచంమీద కూర్చోబోయాను.

బయటనుంచి తలుపుని అలాగే కొడుతున్నారు ఈసారి కొంచెం గట్టిగా కొడుతున్నారు. నాకు విసుగు, కోపం అన్నీ వచ్చేస్తున్నాయి. తలుపుతీసి ఆ బోయ్ గాణ్ణి చితగ్గొట్టాలనిపించింది. మళ్ళీ కొడుతున్నారు.

"ఎవరూ" అని అరిచాను. బయటనుంచి సమాధానం లేదు. నా మాట వినిపించి వుండదు. కాని గట్టిగా తలుపులు బద్దలు కొడుతున్నంత గట్టిగా కొడుతున్నారు. ఇంక తప్పదనుకుని ఆమెని విడిచిపెట్టాను. ఆమె నవ్వుతుంది. వెళ్ళి తలుపులు తీసి ఉలిక్కిపడ్డాను.

ఎదురుగా పోలీసులు. ఒక ఎస్.ఐ, ఇద్దరు కానిస్టేబుల్స్.

"మీరెందుకొచ్చారు. నేను, నా భార్య ఉన్నాం" అన్నాను కంగారుగా.

"నోర్ముయ్ రా బచ్చా. కానిస్టేబుల్స్ వీణ్ణి అరెస్టు చేయండి" చెప్పాడు.

"కూర్చో అన్నయ్యా" అందామె ఎస్.ఐని. ఏమిటీ ఇతను ఆమెకు అన్నయ్యా! ఆమె ఇక్కడున్నట్లు అతనికెలా తెలుసు? ఇందాక ఫోన్‌చేసి చెప్పిందా. అంటే తను ఆడింది నాటకమా?

"వీడేనా అమ్మా నువ్వు ఫోన్‌లో చెప్పింది" అనడిగాడు.


"అవునన్నయ్యా. ఏలూరులో తగిలాడు. ఏవేవో కూసాడు. అప్పుడే బుద్ధి చెప్పాలనుకున్నాను. అలా చెపితే బుద్ధి వచ్చేలా లేదు. ఎంతోమందిని ఇలాగే ప్రయాణాల్లో లొంగదీసుకునేవాడట.కల్లబొల్లి కబుర్లు చెప్పి అభం శుభం తెలియని వాళ్ల శీలాన్ని నాశనం చేసే ఈ రాక్షసుణ్ణి మామూలుగా వదిలిపెట్టకూడదని నేనూ అతనికి లొంగినట్టు నటించి ఇక్కడకు తీసుకొచ్చి నీకు ఫోన్ చేసాను. వీణ్ణి స్టేషన్‌కు తీసుకెళ్ళి మళ్ళీ ఇంకో ఆడపిల్ల వంక కన్నెత్తి చూడకుండా బుద్ధి చెప్పు" అందామె.

నాకు మతిపోయింది. అంతవరకు వేడెక్కిన శరీరం చల్లగా మంచు ముద్దలా అయిపోయింది.

"చూడు మిస్టర్. ఆడపిల్లలనెప్పుడు అంత చులకనగా చూడకు. ఎవరో అమాయకులు తప్ప తెలివైన ఆడవాళ్ళెవరూ లొంగిపోరు. నన్నూ అలాగే జమ కట్టావు. నీ చచ్చు మాటలకు లొంగిపోయానని సంబరపడ్డావు. ఇంకెప్పుడూ ఇలా ప్రవర్తించకు. వెళ్ళు... వెళ్ళి వీళ్ళ ఆతిథ్యం స్వీకరించు" అందామె.

నాకు ఆమెను నమిలి మింగేద్దామా అన్నంత కోపం వచ్చింది. కానీ ఏం చెయ్యలేని నిస్సహాయుణ్ణి. ఆమె ఎస్.ఐ మోటార్‌సైకిలెక్కి ఇంటికిపోయింది. నేను పోలీసుస్టేషన్‌కొచ్చి పడ్డాను.

*






టోపీవాలా

టీవీ 'సీత' దీపికకి – 'రాముదు'దారి కాదు.

అంటే — త్వరలోనే పెళ్ళి చేసుకోబోతోందన్నమాట.

టిప్స్ అండ్ టోస్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన హేమంత్ టోపీవాలాని దీపిక పెళ్ళాడబోతున్నట్టు వార్త.

కంగ్రాట్స్!

—బి.వి.జగన్మోహన్రావ్